




RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAI... సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ మంగళవారం 27-02-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 56 పేజీలు : 4 వెల : రూ 2-00


## అగ్నిపథ్ పథకంతో యువతకు అన్యాయం

**రాష్ట్రపతి ముర్మకు ఖర్గే లేఖ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు సోమవారం లేఖ రాశారు. సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామకాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారి తీసిందని ఖర్గే ఆరోపించారు.

# సమాజంపై నా లక్ష్యం వేరు: భారత్ టెక్స్ సదస్సులో మోడీ

**ప్రభుత్వ జోక్యం కనీస మాత్రంగా ఉండే సమాజం కావాలి**
**ప్రజల సౌభాగ్యానికి అది దోహదకారి**
**మధ్య తరగతి జీవితాల్లో జోక్యం నాకు అయిష్టం**
**'భారత్ టెక్స్' సదస్సులో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : ఎటువంటి సమాజం ఉండాలో ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం విస్పష్టంగా ప్రకటించారు. ప్రభుత్వ జోక్యం కనీస మాత్రంగా ఉండే సమాజం సృష్టి తన లక్షమని ప్రధాని వెల్లడించారు. అది ప్రజల సౌభాగ్యానికి దోహదకారి అవుతుందని మోడీ సూచించారు. పేదల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉండాలని ప్రధాని అన్నారు. 'ప్రభుత్వ జోక్యం కనీస మాత్రంగా ఉండే సమాజాన్ని మనం సృష్టించవలసి ఉంటుందిడ ముఖ్యంగా మధ్య తరగతి జీవితాలలో జోక్యాన్ని నేను ఇష్టపడను' అని మోడీ చెప్పారు.ఢిల్లీలో 'భారత్ టెక్స్ 2024' సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, కనీస మాత్రపు ప్రభుత్వ జోక్యంతో సమాజం సృష్టికి గడచిన పది సంవత్సరాలుగా తాను పోరాడుతున్నానని, వచ్చే ఐదు సంవత్సరాలలో అదే విధంగా చేస్తుంటానని తెలిపారు. దేశంలో సౌభాగ్య కోసం ప్రభుత్వం దోహదపడే ఏజెంట్‌గా వ్యవహరించాలని ఆయన నొక్కిచెప్పారు.




ఇతరుల జీవితాలలో జోక్యం చేసుకోవడమనే ప్రభుత్వ అలవాటును తప్పించడానికి గత పది సంవత్సరాలుగా తాను పోరాడుతున్నానని, 'రానున్న ఐదు సంవత్సరాలలో కచ్చితంగా అదే పని చేస్తాను' అని ఆయన చెప్పారు. దేశంలో అతి పెద్ద ప్రపంచ జౌళి సదస్సులలో ఒకటి భారత్ టెక్స్ 2024.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లే అవుట్ల క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. గతంలో లేవుట్ల క్రమబద్ధీకరణకు అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. వాటిని పరిశీలించిన ప్రభుత్వం.. 31 వరకు వీలు కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర అవుట్స్ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల మంది దరఖాస్తుదారులకు లాభం చేకూరనున్నది. 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31లోపు క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. లేఔట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు వీలు కల్పించింది. దాంతో 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. దేవాయల, వక్ఫ్ భూములు, ప్రభుత్వ

**క్రమబద్దీకరణకు అనుమతించిన సిఎం రేవంత్**
**మార్చి 31లోగా దరఖాస్తుల క్లియర్**
**దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో ఉన్నవాటికి నో**

భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు తప్పా, ఇతర భూముల రెగ్యులరైజేషన్ కు అడ్డంకులు తొలగినట్లయింది. లేఔట్ల భూములను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. తంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరింది. అనుమతి లేకుండా చేసిన లే అవుట్లలో కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరించుకునేందుకు సర్కార్ మరోసారి అవకాశం కల్పించింది. అనధికార లే ఔట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇళ్లు నిర్మాణానికి అనుమతులు రాక, అటు అమ్ముకునేందుకు వీలు లేకుండా ఉండేది. ఈ క్రమంలో ఆ లే ఔట్లలో ఉన్న ఎ÷–లాట్లను క్రమబద్ధీకరించడానికి గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం తీసుకొచ్చింది. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ధరఖాస్తులు వచ్చాయి. ఈ విషయంపై కొందరు కోర్టులను ఆశ్రయించడంతో కొంతకాలం నుంచి ఈ పక్రియకు బ్రేక్ పడింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం లే ఔట్ల కోసం ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 31లోగా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకునేం దుకు ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, చెరువు శిఖం భూములలో ఉన్న లే అవుట్లకు అనుమతి ఇవ్వకూడదని, వాటిని స్కీంలో నుంచి తొలగించారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సైతం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అనుమతించలేదు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి లే ఔట్‌లను వేయడంతో ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం అనుమతి లేని లే ఔట్లను మాత్రమే ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజేషన్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ..

**10 మంది వీఐపీలపై కేసు**




హైదరాబాద్, రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి చోటు చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పది మంది వీఐపీలపై కేసు నమోదు అయ్యింది.ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఇద్దరు అమ్మాయిలతో పాటు మొత్తం 9 మందిపై కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది.వ్యాపారవేత్తలు గజ్జల వివేకానంద్, అబ్బాస్, కేదార్, సందీప్‌లు.. సెలబ్రిటీ శ్వేతతో పాటు లిశి, నీల్‌పైనా కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది. అలాగే.. డ్రగ్స్ సేవించిన నిర్భయతో పాటు రఘు చరణ్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అబ్బాస్ దగ్గర వివేకానంద డ్రగ్స్ కొనుగోలు చేసి.. తన స్నేహితులతో పార్టీ చేసుకున్నట్లు తేలింది. వీళ్లంతా కొకైన్ పేపర్‌లో చుట్టి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొని ఉంది. అంతేకాదు.. ఈ డ్రగ్స్ పార్టీలో మరికొంత మంది ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు చెబుతున్నారు.సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి.. "రాడిసన్ బ్ల్యూ హోటల్ పై స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులతో దాడి చేశాం. అక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడం తో సెర్చ్ చేశాం. అప్పటికే హోటల్ నుండి నిందితులు పరారయ్యారు . అప్పటికే అందించిన సమాచారంతో.. వివేకానంద ఇంటికి వెళ్ళాం. వివేకానంద మంజీర గ్రూప్ కి డైరెక్టర్ గా ఉన్నాడు. ఇంటికి వెళ్లిన సమయం లో పోలీసులకు విచారణకు సహకరించకుండా కొంత ఇబ్బంది పెట్టారు.వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేశాం. వివేకా నంద తో పాటు నిర్భయ్ , కేదార్‌లకు పాజిటివ్ వచ్చింది. వివేక్ కు యూరిన్ టెస్ట్ చేయించాము, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చింది. మొత్తం ఈ పార్టీ లో 10 మంది ఉన్నట్లు గుర్తించాం. రాడిసన్ హోటల్ లో గతంలో పార్టీలు జరిగాయి. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించాం. వివేకా నంద, నిర్భయ్ , కేదార్ పై 121ఎ 27, ఔఆఖా యాక్ట్ కింద కేసులు నమోదు చేశాం. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులు ను కూడా మేము అటాచ్ చేస్తున్నాం అని సీపీ వెల్లడించారు.

# అధికారంలోకి వస్తే అగ్నీపథ్ రద్దు చేస్తాం: మల్లికార్జున్ ఖర్గే

**పాత రిక్రూట్‌మెంట్ విధానం తెస్తాం**
**సాయుధ బలగాల నియామకాల్లో యువతకు 'అన్యాయం'**
**కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే**
**సుమారు 2 లక్షల మంది యువత భవిత అనిశ్చితం**
**రాష్ట్రపతి ముర్మకు ఖర్గే లేఖ**

న్యూఢిల్లీ : 'అగ్నీపథ్' సైనిక రిక్రూట్‌మెంట్ పథకం విషయమై కేంద్ర ప్రభుత్వంపై తన విమర్శల దాడిని కాంగ్రెస్ సోమవారం మరింత ఉద్ధృతం చేసింది. యువజనులకు 'పూర్తి అన్యాయం' జరుగుతోందని పార్టీ ఆరోపించింది. తాము కేంద్రంలో అధికారంలోకి వచ్చినట్లయితే పాత రిక్రూట్‌మెంట్ విధానాన్ని తిరిగి తెస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. 'అగ్నీపథ్' పథకాన్ని 2022లో ప్రారంభించగా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో నెగ్గిన దాదాపు రెండు లక్షల మంది యువజనులకు నియామక పత్రాలు జారీ చేయాలని కాంగ్రెస్ కోరింది. 'అగ్నీపథ్' పథకం కారణంగా సాయుధ బలగాలలో రెగ్యులర్ ఉద్యోగాలు కోరుతున్న యువజనులకు 'ఎంతో అన్యాయం' జరిగిందని ఖర్గే రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు ఒక లేఖలో తెలియజేశారు. వారికి న్యాయం చేకూర్చాలని ముర్మకు ఖర్గే విజ్ఞప్తి చేశారు.సాయుధ బలగాలలో రెగ్యులర్ నియామక ప్రక్రియ రద్దు వల్ల సుమారు రెండు లక్షల మంది యువజనులకు భవిత అనిశ్చితంగా మారిందని ఖర్గే సాయుధ బలగాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి ముర్మకు తన లేఖలో తెలిపారు. 'అగ్నీపథ్ పథకంలో



సువిదిత సమస్యలు అనేకం ఉన్నాయి. సైన్యానికి అగ్నీపథ్ 'విస్మయం కలిగించింది' అని, ఇక 'నౌకా, వైమానిక దళాలకైతే అదిగ్ర్భాంతి కలిగించింది' అని సైనిక దళాల మాజీ అధికపతి జనరల్ ఎంఎం నరవణె రాశారని ఖర్గే తన లేఖలో ముర్మకు నివేదించారు. 'అంతే కాదు. అదే విధమైన జవాన్ల కేడర్‌ల సృష్టి ద్వారా మన జవాన్ల పట్ల ఆ పథకం వివక్షాపూరితంగా ఉంది.నాలుగు సంవత్సరాల సర్వీస్ అనంతరం అగ్నివీర్‌లలో అధిక సంఖ్యాకులను అనిశ్చిత ఉద్యోగ మార్కెట్‌లోకి విడుదల చేస్తారు. దాని వల్ల సామాజిక సుస్థిరత ప్రభావితం అవుతుందని కొందరు వాదించారు' అని ఖర్గే తన లేఖలో వివరించారు. కాగా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'ఎక్స్'లో ఖర్గే లేఖను అనుసంధానిస్తూ, 'న్యాయం కోసం పోరాటంలో దేశభక్తి, ధైర్యసాహసాలు పూర్తిగా ఉన్నసైనిక అభ్యర్థులకు మేము దన్నుగా ఉన్నాం' అని తెలిపారు. 'అగ్నివీర్ పథకం తీసుకురావడం ద్వారా లక్షలాది మంది యువజనుల కలలను బిజెపి ప్రభుత్వం ఛిద్రం చేసింది' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు.

# 28నుంచి ఇంటర్ పరీక్షలు

**ఉదయం 9నుంచి 12 గంటల వరకు పరీక్షలు**
**పూర్తి ఏర్పాట్లు చేశామన్న బోర్డు కార్యదర్శి శృతి ఓజా**

హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఇంటర్ పరీక్షల సందడి మొదలు కానుంది. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇంటర్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజా తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 9, 80, 978 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ 4,78, 718 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ 5,02, 260 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారన్నారు. పూర్తి స్థాయిలో స్టూడెంట్ ఫ్రెండ్లీగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు. కష్టపడి చదివారు... విద్యార్థులు మానసిక ఒత్తిడి తీసుకోకుండా ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలతో పరీక్షల నిర్వహణపై రివ్యూ చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద శాతం సిలబస్ పూర్తి చేశామన్నారు. ఒక్క నిమిషం నిబంధన అమలు కంటే అందరూ 9 గంటలలోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని.. 9 తరువాత అనుమతి లేదని తెలిపారు. 475 మంది ఇంటర్ పరీక్షల గురించి టెలి మానస్‌కి కాల్స్ చేశారన్నారు. ఈసారి కూడా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ టీచర్స్ ఇంటర్ బోర్డు పరీక్షల నిర్వహణకు తీసుకుంటున్నామని శృతి ఓజా వెల్లడించారు.

# నిరుద్యోగులకు శుభవార్త..

**ప్రతి నెల జాబ్ మేళా మంత్రి కోమటిరెడ్డి..**

హైదరాబాద్, ఫిబ్రవరి 26 ,తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇకపై రాష్ట్రంలో ప్రతినెల జాబ్ మేళాను నిర్వహిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.యువత ఎంప్లాయ్ గానే కాకుండా ఎంప్లాయ్ క్రియేటర్ గా మారాలని ఆయన కోరారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ స్కిల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళాకు ఇప్పటివరకు 20 వేల మంది యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మొత్తం 127 కంపెనీలు 12,733 ఉద్యోగాలు కల్పించే ఎందుకు ఈ జాబ్ మేళాను నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెల వివిధ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి చెప్పారు. కష్టపడి చదువుకొని జాబ్ సంపాదించుకుంటూ మళ్లీ చదువుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు.



నా కూతురు కూడా జాబ్ సంపాదించుకున్న తర్వాత మరో 150 మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగిందనీ ఆయన చెప్పారు. ఎంజి యూనివర్సిటీలో ఖాళీల భర్తీ సీఎం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని, ఇప్పటికే రూ.100 కోట్లు యూనివర్సిటీ అభివృద్ధికి కేటాయించామని కోమటిరెడ్డి చెప్పారు. ఈ జాబ్ మేళాలో సుమారు 13,000 మందికి 127 పెద్ద కంపెనీలు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయని, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అరవిందో వంటి కంపెనీలు జిల్లాకు వచ్చి ఉద్యోగాలు కల్పించడం సంతోషకరమని కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ సీఈవో నారెడ్డితో అన్నారు

# ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు..

కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది. ఫిబ్రవరి 27వ తేదీ మంగళవారం కాంగ్రెస్ పార్టీ.. చేవెళ్లలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు రెడీ అయ్యింది. ఈ సభకు ప్రియాంక గాంధీ హాజరుకానున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ సభలో పాల్గొని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మరో రెండు గ్యారంటీలు.. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను ప్రియాంక



గాంధీ ప్రారంభించనున్నట్లు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే.అయితే.. కొన్ని కారణాల వల్ల ప్రియాంక గాంధీ పర్యటన రద్ద అయ్యింది.

# తమిళనాడు బిజెపి అధ్యక్షుడికి ఊరట

న్యూఢిల్లీ: బాణ సంచా నిషేధంలో క్రైస్తవ మిషనరీల పాత్రపై విద్వేషపూరిత ప్రసంగం చేశారన్న ఆరోపణలకు సంబంధించి తమిళనాడు బిజెపి అధ్యక్షుడు, మాజీ ఐపిఎస్ అధికారి అన్నామలైపై చట్టపరమైన చర్యలను చేపట్టకుండా సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. పిటిషనర్ అన్నామలై తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా, న్యాయవాది సాయి దీపక్ వాదనలు



వినిపించిన తర్వాత ఫిర్యాదుదారుడికి, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయమూర్తి సంజయ్ ఖన్నా, జస్టిన్ దీపాంకర్ దత్తాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం నోటీసులు జారీచేసింది.పిటిషనర్ ఇంటర్వ్యూకు చెందిన ప్రతిని న్యాయవాదులు కోర్టుకు సమర్పించారు. ఇందులో ఎటువంటి విద్వేషపూరితమైన వ్యాయలు వేవని వారు వాదించారు. అన్నామలై వ్యాఖ్యలలో ప్రాథమికంగా చూస్తే ఐపిసిలోని సెక్షన్ 153ఎ కింద ఎటువంటి నేరంగా పరిగణించలేమని పేర్కొన్న ధర్మాసనం ఫిర్యాదుదారు పియూష్ మానుష్, తమిళనాడు ప్రభుత్వం నుంచి సమాధానం కోరుతూ నోటీసులు జారీచేసింది.ఏప్రిల్ 29లోగా నోటీసులకు జవాబివ్వాలని కోరిన ధర్మాసనం అప్పటివరకు దీనిపై దిగువ కోర్టు ఎటువంటి చర్యలు చేపట్టరాదని ఆదేశించింది. తనపై దాఖలైన క్రిమినల్ కేసును కొట్టివేయడానికి మద్రాసు హైకోర్టు నిరాకరించంతో దీన్ని సవాలు చేస్తూ ఫిబ్రవరి 8న అన్నామలై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీపావళి పండుగ సందర్భంగా బాణసంచాపై నిషేధం విధించాలని కోరుతూ ఒక క్రైస్తవ మిషనరీకి చెందిన ఎన్‌జిఓ సుప్రీంకోర్టులో తొలుత కేసు వేసిందంటూ ఆ ఇంటర్వ్యూలో అన్నామలై ఆరోపించినట్లు ఆయనపై కేసు నమోదైంది.

# సంపాదకీయం

మంగళవారం 27-02-2024


## పక్కా ప్రణాళిక లేకపోవడమే ఇబ్బంది

వ్యవసాయ ప్రణాళికలను తయారు చేయకుండా రైతుల ఇష్టా నిష్టాలపై వ్యవసాయ ఉత్ప త్తులను సాగించింది. అంత కుముందు ఉన్న వ్యవసాయ ప్రణాళికలను 2021 ?22 నుండి పూర్తిగా ఎత్తి వేసింది. మార్కెట్ ధరలను బట్టి రైతులు పంటలు పండించడమే తప్ప ప్రణాళికా బద్ధంగా వ్యవసాయ ఉత్పత్తి జరగలేదు. వ్యవసాయ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని జరిపిన ఆందోళనలు ప్రభుత్వం పట్టించుకోలేదు. వరి, పత్తి పంటలకు ఇచ్చిన ప్రాధాన్యం ఇతర పంటలకు ఇవ్వలేదు. రాష్ట్రంలో సాగుభూమి 21163 లక్షల ఎకరాలు కాగా, వాస్తవంగా సాగుచేసింది 11123 లక్షల ఎకరాలు మాత్రమే. అందులో యాసంగి 70 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. అనగా వానాకాలం, యాసంగి కలిసి 200 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. చాలామంది రైతులు చవిటి భూములలో కూడా పత్తి లాంటి పంటలు వేసి నష్టపోతున్నారు. ఏ భూమిలో ఏ పంటలు వేయాలన్నది భూసార పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి. భూసార పరీక్షలు జరిపి రైతులకు 'సాయిల్ హెల్త్ కార్డు' ఇవ్వాలి. భూసార పరీక్షలు జరపడం పదేళ్లుగా అమలు చేయనందున రైతులు తమకు తోచిన పంటలు పండిస్తున్నారు. పప్పులు, నూనెలు, ముతకధాన్యాల ఉత్పత్తులు హెచ్చుతగ్గులకు గురవు తున్నాయి. ముతక ధాన్యాల ఉప ఉత్పత్తులు దిగుమతులు చేసుకుంటున్నాము. ఒకవైపున జనాభా 1.9 శాతం పెరుగుతుండగా వ్యవసాయ భూమి విస్తీర్ణం తగ్గుతున్నది. పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతలు నిరంతరం పెరగాలి. ఇందుకుపంటల పరిశోధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. 2014 తర్వాత నుంచి వ్యవసాయ పరిశోధనా ఫలితాలను కూడా దిగుమతి చేసు కున్నాము. మోన్‌శాంటో, డ్యూపాంట్, కార్గిల్, సింజెంటా, బేయర్ లాంటి సంస్థలు వ్యవసాయ పరిశోధనలు చేసి లాభాలు సంపాదిస్తున్నాయి. రాష్ట్ర వాతావారణానికి అనుకూలంగా ప్రాంతీయంగా వ్యవసాయ పరిశోధనలు జరగాలి. ఇతర దేశాలలోని పరిశోధనా ఫలితాలను వినియోగించడం ద్వారాపంటల ఉత్పత్తులు దెబ్బతిని రైతులు నష్ట పోతు న్నారు. ప్రతి మూడువేల ఎకరాలకు ఒక ఏఈఓను (వ్యవసాయ విస్తరణాధికారి) నియమించాలని రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ నేటికీ తగినంతమంది వ్యవసాయ అధికారులను గత ప్రభుత్వం నియమించలేదు. హార్టికల్చర్ శాఖలో 2179 పోస్టులకు గాను 901 ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 2,800 పోస్టులు ఖాళీలున్నాయి. రాష్ట్రంలో 1,167 గోదాముల ద్వారా 24.74 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సౌకర్యాన్ని కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 2014 వరకు 710 గోదాములలో 7.39 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. ఆ తర్వాత ప్రకటించిన 457 గోదాముల నిర్మాణం నేటికీ పూర్తికాలేదు. వ్యవసాయ ఉత్పత్తులను గ్రేడింగ్ చేసి బాక్సులు లేదా సంచులలో నింపి గోదాములలో నిల్వ చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేసి అదనపు ఆదాయం వచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించి ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. వ్యవసాయ ప్రణాళికలో పంట రుణాలుఅత్యంత కీలకమైనవి. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం బ్యాంకుల వాణిజ్య వ్యాపారంలో 40 శాతం వ్యవసాయ రంగానికి రుణాలివ్వాలి. అందులో 18 శాతం పంటరుణాలు ఇవ్వాలి. అందుకు తగినవిధంగా ప్రతి ఏటా మే నెలలో వ్యవసాయ రుణ ప్రణాళికను తయారుచేయాలి. కానీ వ్యవసాయ శాఖ ఆగస్టులో రుణప్రణాళికను విడుదల చేస్తున్నది. వ్యవసాయ బడ్జెట్ తగినంత కేటాయించకపోవడం వల్ల వ్యవసాయా భివృద్ధికి, నూతన టెక్నాలజీని వినియోగించడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. 2023?24లో రూ. 18,370 కోట్లు కేటాయింపులు చూపారు. కానీఇందులో రైతుబంధు రూ. 11,704 కోట్లు, రైతు బీమా రూ. 1,167 కోట్లు, వ్యవసాయ రుణమాఫీ రూ. 4,692 కోట్లు, మొత్తం రూ. 17,565 కోట్లు కేటాయించారు. ఈ పథకా లను మినహాయిస్తే వ్యవసాయానికి కేటాయించింది రూ. 807 కోట్లు మాత్రమే. వ్యవసాయ ప్రణాళికను శాస్త్రీయంగా రూపొందించడం వలన వ్యవసాయ ఉత్పత్తులు పెరగడానికి రాష్ట్రంలో వాతావరణ అనుకూలత ఉంది. సమ శీతోష్ణ వాతావరణం వలన రాష్ట్రంలో విత్తనోత్పత్తితో పాటు వాణిజ్య పంటలకు, హార్టికల్చర్ పంటలకు అవకాశాలున్నాయి. వాతావరణాన్ని బట్టిపంటలు పండించేందుకు తగిన శిక్షణనివ్వాలి. ప్రభుత్వ రంగంలోని పరిశోధనా కేంద్రాలకు శాస్త్ర వేత్తలను, నిధులను కేటాయించి అధికోత్పత్తికి దోహదం చేయాలి.

# ఆర్టీసీ విలీనం ఎప్పుడూ

హైదరాబాద్, ఫిబ్రవరి 26హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించింది. అందుకు సంబంధించి చర్యలు చేపట్టింది. కానీ అంతలోనే ఎన్నికలు జరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే 'అపాయింటెడ్ డే' అమలు చేయడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాశారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలు, 2013 పీఆర్సీ బాండ్స్ పేమెంట్ చెల్లించడంపై లేఖలో హరీష్ రావు ప్రస్తావించారు.హరీష్ రావు రాసిన లేఖలో ఏం ప్రస్తావించారంటే..'కార్మికులు, ఉద్యోగుల భద్రత, సంస్థ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు వీలుగా బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేయడం తెలిసిందే. గత ఏడాది చివరి అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించిన ఆర్టీసీ విలీన బిల్లును కొన్ని వివరణలు కోరుతూ, గవర్నర్ తమిళిసై మొదట ఆమోదించలేదు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వడంతో పాటు, ఆర్టీసీ కార్మికులతో కలిసి తెచ్చిన వత్తిడి ఫలితంగా గవర్నర్ బిల్లును ఆమోదించారు. శాసనసభ, గవర్నర్ ఆమోదించిన బిల్లును అమలు చేసే 'అపాయింటెడ్ డే' మాత్రమే మిగిలి ఉంది. ఎన్నికల కోడ్ రావడంతో మా ప్రభుత్వం విలీన నిర్ణయాన్ని అమలు చేసే 'అపాయింటెడ్ డే' నిర్వహించలేకపోయింది. ఎన్నికలు పూర్తయిన వెంటనే 'అపాయింటెడ్ డే' అమలు చేస్తామని బి.ఆర్.ఎస్. నాడు స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో కూడా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విలీన బిల్లును అమలు చేసి, ఆర్టీసీని ప్రభుత్వంలో కలుపుతామని, కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని ఇచ్చిన హామీని నెరవేర్చాలని' బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఓ లేఖ ద్వారా సీఎం రేవంత్ దృష్టికి తీసుకొచ్చారు.'రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర నెలలు దాటినా, ఇంత వరకు ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించిన 'అపాయింటెడ్ డే' ప్రకటించలేదనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. వాస్తవంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభిచిన నాడే, ఆర్టీసీ విలీనానికి సంబంధించిన జీవో విడుదల చేస్తారని కార్మికులు, ఉద్యోగులు ఆశించారు. కానీ నేటి వరకు విలీనానికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ముఖ్యంగా మహిళా కండక్టర్లపై పనిభారం చాలా పెరిగింది. బస్సుల్లో ఎక్కువ మంది మహిళలు ఉండడంతో ఓవర్ లోడ్ వెహికిల్ నడపలేక డ్రైవర్లు, కిక్కిరిసిన బస్సుల్లో కలియ తిరుగుతూ టికెట్లు ఇవ్వడానికి కండక్టర్లు ఎంతో శ్రమించాల్సి వస్తున్నది. డ్రైవర్లు ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తున్నది. వారి అదనపు శ్రమను దృష్టిలో పెట్టుకుని అయినా వెంటనే 'అపాయింటెడ్ డే'ని ప్రకటించి, విలీన జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం మార్చి నెల నుంచైనా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లించాలని' తన లేఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని హరీష్ రావు కోరారు.ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 1000 డీజిల్ బస్సులను కొనుగోలు చేయడంతో పాటు, 500 ఎలక్ట్రిక్ బస్సులను కిరాయికి కూడా తెప్పించిందన్నారు. వాటిని కూడా మీరే ఇటీవల ప్రారంభించారు. పెరిగిన మహిళల రద్దీని దృష్టిలో పెట్టుకుని మరో 2000 బస్సులను అదనంగా కొనుగోలు చేయాలని కోరారు. 2013లో జారీ చేసిన పీఆర్సీ బాండ్స్ కు పేమెంటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మీరు చెప్పిన విధ్ధంగానే బాండ్స్ కు అనుగుణంగా నగదు చెల్లింపులు చేయాలని హరీష్ రావు కోరారు. అదనపు బస్సులు సమకూర్చే విషయంలో, పీఆర్సీ బాండ్స్ చెల్లించే విషయంలో మీరే స్వయంగా చొరవ చూపగలరని సీఎం రేవంత్ రెడ్డికి తాజా లేఖ ద్వారా మాజీ మంత్రి హరీష్ రావు విన్నవించారు..

# భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్



-నేడు ఆయన వర్ధంతి

భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా మరియు అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైల్లు పరిగెత్తించిన ఆజాద్ మనదేశం గర్వించదగ్గ అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఈయన పండిత్‌జీగా కూడా పిలువబడ్డారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బాద్రా (భాబ్ గా) గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత గ్రామంలోనే పూర్తి చేసిన ఈయన వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించారు. 1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలతచెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మాగాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికిగానూ ఈయన తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారు. విచారణ సందర్భంగా కోర్టులో "నీ పేరేంటి?" అని మెజిస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు ఆయన పెద్ద శబ్దంతో "ఆజాద్" అని అరచి చెప్పారు. దాంతో ఆయనకు మెజిస్ట్రేట్ 15 కొరడా దెబ్బలు శిక్షగా విధించాడు. అయితే ప్రతి కొరడా దెబ్బకు ఆయన భారత్ మాతాకీ జై (వందేమాతరం) అంటూ గొంతెత్తి నినదించారు. ఇక అప్పటినుంచి చంద్రశేఖర్ ఆజాద్‌గా ఆయన పేరు స్థిరపడిపోయింది. సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారతదేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందేనని ఆయన బలంగా నిశ్చయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గనిర్దేశకుడిగా మారారు. 1928వ సంవత్సరంలో పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి కన్నుమూసిన 'పంజాబ్ కేసరీ లాలాలజపతిరాయ్ మృతికి ప్రతికారంగా రాజ్ గురు, భగత్ సింగ్, బ్రిటీష్ పోలీస్ అధికారి సాండర్స్ ను కాల్చి చంపగా, సాండర్స్ వెంట వచ్చిన హెడ్ కానిస్టబులు రాండ్ ను అజాద్ కాల్చి చంపాడు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ ప్రభుత్వాలు ఆజాద్ ను సజీవంగా పట్టుకునే ప్రయత్నం చేశాయి. అతనిని ప్రాణాలతో తీసుకువచ్చినా లేక చంపి తెచ్చినా 30 వేల రూపాయలు బహుమతిగా ప్రకటించారు. అ రోజు 1931, ఫిబ్రవరి 27, శుక్రవారం అలహాబాదులోనిల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టుముట్టారు. ఆజాద్‌ను లొంగిపోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు లొంగకుండా, ఒక్కడే పోరాడుతూ ముగ్గురు పోలీసులను హతమార్చారు. అలసిపోయేదాకా పోరాడిన ఆయన చివరి క్షణంలో తన వద్ద మిగిలిన ఒకే ఒక్క బుల్లెట్‌తో తనను తానే కాల్చుకుని అశువులు బాసారు. సాధారణ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని దహన సంస్కారాలకు రసూలాబాద్ ఘాట్‌కు తరలించారు. ఇది వెలుగులోకి రావడంతో ఘటన జరిగిన పార్కును ప్రజలు చుట్టుముట్టారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆజాద్‌ను కొనియాడారు.

# కొత్త క్రిమినల్ చట్టాలను సవాల్ చేయడానికి మీరెవరూ..? పిటిషనర్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు

బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు ముగింపు పలుకుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకువచ్చింది. ఇండియన్ పీనల్ కోడ్ (ఎఖఅ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(అతీఖఅ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత - 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత -2023, భారతీయ సాక్ష్య చట్టం?2023 బిల్లులను తీసుకువచ్చింది. లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం



అనంతరం గతేడాది డిసెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రవేయడంతో చట్టరూపం దాల్చాయి. ఈ మూడు చట్టాలు ఈ ఏడాది జులై ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, ఈ చట్టాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. 'కొత్త క్రిమినల్ చట్టాలను సవాల్ చేయడానికి మీరెవరు?' అంటూ ప్రశ్నించారు. పిటిషన్‌లో హోం, న్యాయమంత్రిత్వ శాఖలను పార్టీలుగా చేర్చాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. కొత్త క్రిమినల్ చట్టాల అమలులోకి రానుండడంతో భారీగా మార్పులు రానున్నాయి. హిట్ అండ్ రన్ కేసుల్లో కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇటీవల డ్రైవర్లు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత డ్రైవర్స్ యూనియన్‌తో చర్చించి చట్టంలు మార్పులు చేస్తామని హామీ ఇచ్చింది. ఇండియన్ జ్యుడీషియల్ కోడ్ సెక్షన్ 106(2)ని ప్రస్తుతం అమలు చేయడం లేదని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇండియన్ జ్యుడీషియల్ కోడ్‌లో మొత్తం 358 సెక్షన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా పోలీసులకు కొత్త చట్టాలపై శిక్షణ సైతం సాగుతున్నది.

# మా పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు సీఎం స్టాలిన్ కుట్ర: తమిళనాడు మాజీ సీఎం

హైదరాబాద్ :అధ్యక్షుడు, సీఎం స్టాలిన్ ప్రయత్నిస్తున్నారని తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి ఆరోపించారు. నైవేలి టౌన్‌షిప్‌లో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలిత కాంస్య విగ్రహాన్ని గురువారం రాత్రి పళనిస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పళనిస్వామి మాట్లాడుతూ.. నైవేలీ టౌన్‌షిప్‌లో జయలలిత ఎంజీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారని, ఇప్పుడు తాను ఆమె విగ్రహాన్ని ఆవిష్కరించానని చెప్పారు. అన్నాడీఎంకే ప్రభుత్వం అమలు చేసిన పథకాలను డీఎంకే నిలిపివేసిందని, దాంతో రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని వ్యాఖ్యానించారు. తమ హయాంలో పంట రుణాలు రద్దు చేశామని, రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించామని పళనిస్వామి గుర్తుచేశారు. డీఎంకే తీరుతో ప్రస్తుతం డెల్టా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ పార్టీ నేతలపై స్టాలిన్ ఎన్ని కేసులు నమోదు చేసినా న్యాయస్థానాన్ని ఆశ్రయించి గెలిచి చూపిస్తామని సవాల్ చేశారు.

# గ్యాస్ ధర చెల్లించాల్సిందే...

## తర్వాత అకౌంట్ కు క్యాష్ బదిలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 26,మరో రెండు గ్యారెంటీలను అమలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. 'మహాలక్ష్మీ' పథకంలో భాగంగా ఈ నెల 27వ తేదీన రూ. 500కే గ్యాస్ సిలిండర్‌ను ప్రారంభించనుంది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ కూడా రూపొందిస్తోంది. ఈ స్కీంలోకి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్న లబ్దిదారులను కూడా తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కీలక సూచనలు ఇచ్చింది. లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పుడు తొలుత పూర్తి ధర చెల్లించాల్సిందేనని.. ఆ తర్వాత రూ. 500 నగదు రీయింబర్స్ రూపంలో లబ్ధిదారుల



అకౌంట్‌లలోకి బదిలీ చేస్తామని తెలిపింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ. 955 కాగా.. ఇందులో వినియోగదారుడు చెల్లించాల్సింది రూ.500, కేంద్ర రాయితీ రూ. 40 పోనూ, మిగతా రూ. 415ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లో గ్యాస్ సిలిండర్ రూ.955 కాగా, అర్వపల్లిలో రూ. 974, మహబూబ్‌నగర్‌లో రూ. 958.50గా ఉంది. ఇలా రాష్ట్రంలోని ప్రతీ నగరం, పట్టణం, గ్రామం.. ఏ చోటైనా సిలిండర్ ఛార్జీల్లో తేడాలు ఉంటాయి. రవాణా ఛార్జీల వ్యత్సాసమే ఇందుకు కారణం. ఇక రాష్ట్రంలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల లబ్ధిదారులు 11.58 లక్షల మంది ఉండగా.. వారందరినీ కూడా మహాలక్ష్మీ పథకంలోకి చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. వీరికి కేంద్రం నుంచి ప్రతి సిలిండర్‌కు రూ.340 రాయితీ లభిస్తోంది. ఈ రాయితీ పోనూ.. మిగతా మొత్తం, అదనంగా రవాణా ఛార్జీలు కూడా పడకుండా.. ఆ డబ్బునంతా ప్రభుత్వం భరిస్తుంది. ఉదాహరణకు గ్యాస్ సిలిండర్ ధర రూ. 955 కాగా, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లబ్దిదారుడు గ్యాస్‌కు చెల్లించాల్సింది రూ. 500, ఇక మిగిలిన దానిలో కేంద్ర ప్రభుత్వ రాయితీ రూ. 340 వస్తే.. మిగతా రూ. 115ని రాష్ట్ర ప్రభుత్వం రాయితీగా చెల్లిస్తుంది. కాగా, ఆదివారం ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది పౌరసరఫరాల శాఖ. అలాగే పథకంలో భాగంగా రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే.

# ఇచ్చింది చిరు కానుకే కానీ.. ఎంతో సంతోషాన్నిచ్చింది : కేటీఆర్

హైదరాబాద్ : 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎంతో మందికి చేయూతనిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పదో తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు కేటీఆర్ చిరు కానుక అందించారు. తన నియోజకవర్గం రాజన్న సిరిసిల్లకు చెందిన ఓ 3 వేల మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేశారు. వారందరికీ కేటీఆర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ విషయాన్ని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వెల్లడిస్తూ.. ఇచ్చింది చిన్న కానుకే కానీ.. ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.గతేడాది మార్చి నెలలో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న 2 వేల మంది విద్యార్థులకు కేటీఆర్ డిజిటల్ ట్యాబ్‌లను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.



# మోదీ సర్కార్ నిర్వాకంతో చిక్కుల్లో చిన్నతరహా పరిశ్రమలు : కనిమొళి

కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తోందని డీఎంకే నేత కనిమొళి మోదీ సర్కార్‌పై సోమవారం విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వ తీరుతో ముఖ్యంగా చిన్నతరహా పరిశ్రమలు ఛిద్రం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఏర్పాటయ్యే తదుపరి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, మతం పేరుతో పాలన చేపట్టరాదని ఆమె అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలు కీలకమైనవని, మోదీ సర్కార్ ప్రజల గోడును పట్టించుకోవడం లేదని ఆమె దుయ్యబట్టారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తోందని, మీడియాను తన గుప్పిట్లో ఉంచుకుంటోందని కనిమొళి ఆరోపించారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన కేంద్రం చిన్నతరహా పరిశ్రమలను విస్మరించడంతో అవి సమస్యలను ఎదుర్కొంటున్నాయని మండిపడ్డారు. తాము లేవనెత్తే ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.



## బ్రహ్మోస్ క్షిపణే ఇప్పుడు మా ప్రధాన ఆయుధం కానుంది: నేవీ చీఫ్




భారత నౌకా దళానికి ఇప్పుడు ఎక్స్‌టెండెడ్ రేంజ్ బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణే ఇప్పుడు తమ ప్రధాన ఆయుధం కానున్నదని నేవీ చీఫ్ అడ్మిరలఆర్ హరికుమార్ తెలిపారు. ఇతర దేశాల నుంచి సమకూర్చుకున్న పాతకాలపు క్షిపణి వ్యవస్థ స్థానంలో బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను తీసుకొచ్చామని, ఇదే ఇప్పుడు నేవీలో ప్రధాన ఆయుధం కానున్నదని నేవీ చీఫ్ పేర్కొన్నారు. సోమవారం పుణేలో జరిగిన డిఫెన్స్ ఎక్స్‌పోలో ముగింపు వేడుకల్లో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.'ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే బ్రహ్మోస్ క్షిపణి ఇప్పుడు మాకు ప్రధాన ఆయుధం కాబోతున్నది. వైమానిక దళంలో, యుద్ధ విమానాల్లో కూడా బ్రహ్మోస్ క్షిపణే ప్రధాన ఆయుధం కానుంది. ఈ క్షిపణి సామర్థ్యాలు, పరిధిని మెరుగు పర్చారు. కాబట్టి పాతకాలపు క్షిపణి వ్యవస్థ స్థానంలో బ్రహ్మోస్‌ను స్థాపితం చేస్తున్నాం' అని నేవీ చీఫ్ చెప్పారు.'బ్రహ్మోస్ చాలా శక్తిమంతమైన క్షిపణి. దీని పరిధి, సామర్థ్యం దేశీయంగానే మెరుగుచేశారు. నిజం చెప్పాలంటే బ్రహ్మోస్ క్షిపణి ఇక దేశంలోనే తయారవుతుంది. ఎవరిపైనా ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశంలోని ఈ క్షపణి రిపేర్ చేయవచ్చు. స్పేర్ పార్ట్స్ కూడా ఇక్కడే లభ్యమవుతాయి. కాబట్టి ఇది భారత్‌కు చాలా సానుకూలాంశం' అని ఆయన పేర్కొన్నారు.త్వరలో 200కు పైగా క్షిపణుల కొనుగోలుకు సంబంధించిన రూ.19 వేల కోట్ల డీల్‌కు భారత క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ క్లియరెన్స్ ఇచ్చిన కొన్ని రోజులకే నేవీ చీఫ్ హరికుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ డీల్‌పై బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత రక్షణ శాఖ వచ్చే నెల 5న సంతకాలు చేయనున్నాయి. బ్రహ్మోస్ ఏరోస్పేస్ అనేది 1998లో ఏర్పాటైన భారత్-రష్యా జాయింట్ వెంచర్.


## 7వ తరగతి విద్యార్థి ఆత్మహత్య.. ఇద్దరు టీచర్లపై కేసు బుక్

అలప్పుజా: కేరళలో ఏడవ తరగతి చదువుతున్న 13 ఏళ్ల విద్యార్థి వారం క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కేసులో హోలీ ప్యామిలీ విజిటేసన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఇద్దరు టీచర్లను బుక్ చేశారు. ఫిబ్రవరి 15వ తేదీన బాధితుడు ప్రజిత్ మనోజ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ రోజున స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత అతను బలవన్మరణానికి పాల్పడ్డాడు. టీచర్లు అతన్ని మానసిక, శారీరకంగా హింసించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఆ స్కూల్ పీఈటీతో పాటు మరో లేడీ టీచర్‌పై కేసు బుక్ చేశారు. ఐపీసీలోని సెక్షన్ 324, 75, జువెనైల్ జస్టిస్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేశారు. ఆ రోజున పీఈటీ టీచర్ పిల్లవాడిని కొట్టినట్లు తండ్రి పోలీసు ఫిర్యాదులో ఆరోపించాడు. మరో టీచర్ ఆ విద్యార్థిపై దుర్భాషలాడారు. ప్రజిత్, అతని ఫ్రెండ్ నీళ్లు తాగేందుకు బయటకు వెళ్లి మళ్లీ క్లాస్‌రూమ్‌కు వచ్చారు. అయితే ఆ సమయంలో ప్రజిత్‌ను ఓ టీచర్ తీవ్రంగా కొట్టారు. మరో టీచర్ ఆ విద్యార్థిని తిట్టారు.



## బీఆర్ఎస్ తో పొత్తు అంటే చెంపల పగలకొట్టాలి-బండి సంజయ్

కరీంనగర్, విజయ సంకల్ప యాత్ర కు ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోంది. తెలంగాణలో 17 ఎంపీ సాధించి బీజేపీ క్లీన్ స్వీప్ చేయబోతోంది. ఇవి మోదీ ఎన్నికలు?.ప్రజలు నరేంద్రమోదీని మళ్లీ ప్రధాని చేయాలని నిర్ణయించేశారని కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో అయన మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 370 ఎంపీ సీట్లు సాధించబోతున్నాం. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రెండో విడత ప్రజాహిత యాత్రను ప్రారంభించాం. మలిదశ యాత్ర హుస్నాబాద్, హుజూరాబాద్, మానకొండూరు, చొప్పదండి, కరీంనగర్ నియోజకవర్గాల్లో పూర్తి చేస్తామని అన్నారు. తొలిదశ యాత్రకు అపూర్వ స్పందన లభించింది. కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవబోతున్నం. సీబీఐ, ఈడీని శాసించే అధికారం బీజేపీకి లేదు?



అవి స్వతంత్ర్య విచారణ సంస్థలు.సీబీఐ సేకరించిన ప్రాథమిక ఆధారాలు, సాక్షాల ఆధారంగా కవితకు నోటీసులిచ్చారని అన్నారు. ఆధారాలుంటే ఎంత పెద్దవారైనా ఉపేక్షించ కూడదన్నదే బీజేపీ విధానం. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం నడుస్తోంది. గతంలో రెండు పార్టీలు పొత్తు పెట్టుకుని కలిసి పోటీ చేసిన చరిత్ర ఆ పార్టీలదే.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసే బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇట్లాంటి ప్రచారం చేసి లబ్ది పొందాలని చూశారు. బీజేపీ 5, 6 రోజుల్లో ఎంపీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించబోతోంది. ఇంకా బీఆర్ఎస్ తో పొత్తు ఎక్కడిది? బీఆర్ఎస్ తో పొత్తు అంటే చెంపల పగలకొట్టాలి..చెప్పుతో కొట్టాలని నేనే చెబుతున్నా. కరీంనగర్ నియోజకవర్గానికి వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి. గ్రామాల వారీగా చేసిన అభివృద్ధి, కేంద్ర విజయాలతోపాటు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ ప్రధానిగా మోదీని చేయడమే లక్ష్యంగా ప్రజాహిత యాత్ర.

# ఆర్టీసీకీ ఆదాయం తెచ్చిన మేడారం

వరంగల్,ఫిబ్రవరి 26: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు వసూళ్లు తెచ్చిపెట్టింది. ఈ సారి ఊహించని విధంగా గణనీయంగా ఆదాయం పెరిగింది. రెండేళ్లకోసారి జరుగుతున్న మేడారం జాతరకు భక్తులను ఆర్టీసీ సంస్థ క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నది. జాతర భక్తులను తరలించడంలో ప్రజల మెప్పు పొందుతూ ఆదాయాన్ని పెంచుకున్నది. ఈ ఫిబ్రవరిలో జరిగిన మేడారం జాతరకు రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ మెరుగైన సేవలు అందించింది. వారం రోజులపాటు రాత్రింబవళ్లు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సంస్థ భక్తులను చేరవేసింది. వరంగల్ ,ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి రీజియన్ల నుంచి వేల బస్సులు మేడారం జాతరక రాకపోకలు కొనసాగించాయి.ప్రతి జాతరలో వరంగల్ రీజియన్ నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఈసారి కూడా ఉమ్మడి వరంగల్ రీజియన్ పరిధిలోని వరంగల్-1, వరంగల్-2, హన్మకొండ, భూపాలపల్లి, తొర్రూర్, మహబుబాబాద్, జనగాం, నర్సంపేట, పరకాల డిపోల నుంచి హన్మకొండ, కాజీపేట, వరంగల్ కూరగాయాల మార్కెట్,

### వరంగల్ రీజియన్‌లో భారీగా రాబడి

జనగాం, స్టేషన్ ఘన్‌పూర్, కొత్తగూడ, పరకాల, చిట్యాల, మహబుబాబాద్, భూపాలపల్లి, ములుగు ఘన్‌పూర్, కాటారం, సిరోంచ, కాళేశ్వరం, తొర్రూర్, వర్ధన్నపేట, నార్లాపూర్, పస్రా పాయింట్ల నుంచి వరంగల్ రీజియన్ నుంచి రాత్రి పగలు భక్తులను గమ్యస్థానాలకు చేరవేశాయి. గత జాతరకంటే ఈసారి బస్సులలో ప్రయాణించిన భక్తుల సంఖ్య పెరిగిందని అంటున్నారు. మొత్తానికి మేడారం జాతర పేరుతో ఆర్టీసీ వరంగల్ రీజియన్‌కు ఆదాయం గణనీయంగా పెరిగింది.

జాతర జాతరకు ఆదాయం పెంచుకోవడంలో వరంగల్ రీజియన్ అధికారులు , సిబ్బంది శక్తివంచన లేకుండా పనిచేయడం వల్ల ఆదాయం పెరుగుతుందని చెప్పవచ్చు. మొత్తానికి జాతరతో ఆర్టీసీ సంస్థకు భారీగా ఆదాయం రావడం వల్ల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# దేశం యావత్తూ మోడీని కోరుకుంటోంది



సిద్దిపేట,ఫిబ్రవరి26: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో పోటీ చేసి 10 సీట్లకు పైగా గెలవాలన్న లక్ష్యంతో పనిచేస్తోందని, అందుకే బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించామని ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా గజ్వేల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. కానీ ఇప్పటికీ ఒక్క హామీ కూడా నెరవెర్చ లేదన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు దొరకని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి తన తరపున విన్నవిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు పార్టీలకు అతీతంగా మోదీకే ఓటు వేస్తామని అంటున్నారన్నారు.

### మరోమారు ప్రధానిగా మోడీ
### మీడియాతో ఈటెల రాజేందర్

దేశం సుభిక్షంగా ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే మోదీ కే ఓటు వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. 370 ఆర్టికల్, 500 సంవత్సరాలకు పైబడి కొట్లాడిన అయోధ్య కానీ, త్రిబుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నది మోదీ అని చెప్పుకొచ్చారు. ప్రపంచ చిత్ర పటంలో ఎదుగుతున్న దేశంగా ఉన్న భారత దేశాన్ని మోదీ ఎంతో గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు మందులు అందించిన ఘనత మోదీ దే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం తప్ప యే ఒక్క హామీ ని నెరవేర్చలేదని ఈటెల రాజేందర్ విమర్శించారు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భారాస అధినేత కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. లోకసభ ఎన్నికల్లో మాత్రం భాజపాకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవం నిలబెట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. 10 లక్షల మంది మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. మహిళలు, యువత అంతా కలిసి మోదీని మరోసారి గెలిపించుకోవాలనుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా కుంభకోణాలే. మోదీ నాయకత్వంలో ఎలాంటి మచ్చ లేకుండా భాజపా ప్రభుత్వం కొనసాగుతోందని ఈటల అన్నారు.

# వెస్టర్న్ ఆస్ట్రేలియా బృందంతో మంత్రి దామోదర చర్చలు

### అక్కడి పారామెడికల్ ఉద్యోగావాకాశాలపై ఆరా

హైదరాబాద్,ఫిబ్రవరి26( హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా హెల్త్ మినిస్టర్ అంబర్ జెడ్ సందర్సన్, గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్‌కు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం హైదరాబాద్‌లో మంత్రితో సమావేశమయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియాలో మెడికల్, పారామెడికల్ హెల్త్ కేర్ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహాతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్స్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు 22,970 మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నర్సింగ్, పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వారు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. ఇక్కడ మెడికల్, పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అంబర్ జెడ్ సందర్సన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి కర్ణన్, సీఈవో డా. విష్ణువర్ధన్ రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ హైమావతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి, డాక్టర్ వాణి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడ్మిన్), డాక్టర్ శివరామ ప్రసాద్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్) నిమ్స్ డైరెక్టర్ బీరప్పలు పాల్గొన్నారు.

# అధికారమే గంటా రాజకీయ లక్ష్యం

విశాఖపట్టణం,ఫిబ్రవరి26 : ఎపిలో తిరిగి అధికారమే లక్ష్యంగా టిడిపి యుద్దం తరహాలో అధికార వైసిపిపై పోరాడుతోంది. వివిధ సమస్యలే కావచ్చు..లేదా నిర్ణయాలు కావచ్చు ప్రభుత్వం తీరుపై మండి పడుతోంది. ఎక్కడిక్కడ నేతలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాడుతున్నారు. వైసిపి పాలనను నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ఒకప్పుడు టిడిపిలో అధికారం వెలగబెట్టి, మంత్రిపదవిని అనుభవించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాత్రం ఆరునెలల క్రిత వరకు అంటీముట్టనట్లుగా ఉన్నారు. ఆయన వైసిపిలోకి వెళతారని ఒకసారి, జనసేనలోకి వెళతారని మరోసారి, బిజెపిలోకి కూడా వెళతారని ప్రచారం సాగింది. గతంలోనే ఆయన వైసిపిలోని వెళ్లాలని ప్లాన్ వేసుకున్నా ఎందుకనో బెడిసికొట్టింది. దీంతో అటు అధికార పార్టీలోకి వెళ్లలేక..ఇక టిడిపిలో ఇమడలేక రాజకీయ దోబూచులాడారు. వైసిపిలోకి వెళ్లాలనుకున్నా విజయసాయి అడ్డుపడడంతో వెనక్కి తగ్గారు. అలాగని టిడిపిలో చురుకుగా లేరు. మూడున్నరేళ్లుగా ఇదే ఆయన అనుసరించారు. దాదాపుగా వైసిపిలో చేరుతారనుకున్న సమయంలో ఆనాటి మంత్రి అవంతి శ్రీనివాస్ అడ్డుపుల్ల వేశారని ప్రచారం జరిగింది. మొత్తంగా అధికారం ఉంటే తప్ప నిలబడని రాజకీయ వ్యవహారాన్ని గంటా అలవర్చుకున్నారు. వైసిపిలో చేరివుంటే ఏదో ఒక పదవిని తగిలించుకుని చురుకుగా తిరిగే వారేమో అని రాజకీయాల్లో చర్చ సాగింది. ఇకపోతే విశ్వాఖ ఉద్యమ సమయంలో ఇచ్చిన రాజీనామాను వ్యూహాత్మకంగా స్పీకర్ సీతారామ్ ఇటీవల ఆమోదించి ఝలక్ ఇచ్చారు. ఇప్పుడేమో గంటా తనసీటు ఎక్కడ అంటూ గంటకొడుతూ బయలుదేరారు. చంద్రబాబు ఏమి హామీ ఇచ్చారో తెలియదు కానీ...భీమిలి కోసం పట్టుబడుతున్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న కాపు నేతగా గుర్తింపు ఉన్నా..రాజకీయంగా మాత్రం అధికారపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. అలాగే అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పుడూ వార్తల్లో నిలిచేందుకు తాపత్రయం పడతారు. రాజకీయాలను తన చుట్టూ తిప్పుకోవాలనే తాపత్రయం ఆయనలో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో విశాఖ

### ఇన్నాళ్లూ అంటీముట్టనట్లుగా వ్యవహారం

ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందినా , టిడిపి అధికారం కోల్పోవడంతో ఆయన రాజకీయ స్తబ్దత పాటించారు. పార్టీకి, ప్రజలకు పెద్దగా అందుబాటులో ఉండలేదు. పార్టీకోసం బహిరంగ వేదికలపైకి వచ్చిన సందర్భం లేదు. వైసిపిలోకి వెళ్లలేక పోయినా టిడిపిలో అయినా రాజకీయంగా చురుకుగా ఉండలేదు. అలాగే చంద్రబాబుతో సఖ్యత కొనసాగించలేదు. ఈ క్రమంలో చంద్రబాబుతో దూరం పెరిగిందనే ప్రచారం ఉంది. ఉత్తరాంధ్రలో పార్టీ పటిష్టత, భవిష్యత్ ప్రణాళికల కోసం చంద్రబాబు ఎమ్మెల్యేలతో ముఖాముఖీ సమావేశం అయిన సందర్భంలోనూ ...గంటా ఎక్కడా కానరాలేదు.

దీంతో అసలు ఏం జరుగుతుందనే ఉత్సుకత రాజకీయ వర్గాల్లో రేకెత్తింది. మరోవైపు అధినేతతో కనీసం ఫోన్‌లో అయినా చర్చించేందుకు రావడం లేదు. ఉత్తరాంధ్రలో కూడా టిడిపి గట్టిగా పోరాడుతున్నా ఆయన మాత్రం అంటీ ముట్టనట్లుగా వ్యవహరించారు. చాలాకాలంగా గంటా శ్రీనివాస్ పక్కపార్టీల వైపు చూస్తున్నారనే ప్రచారం సాగింది. మొదట్లో వైసీపీలో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేసినా వర్కవుట్ కాలేదు. మాజీమంత్రి అవంతి, ఎంపీ విజయసాయిరెడ్డి వంటి వారు బహిరంగ వేదికలపైనే వ్యతిరేకించారు. ఆ తర్వాత టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న గంటా.. మధ్యలో కాస్త యాక్టివ్ రోల్ తీసుకునేందుకు ప్రయత్నించారు. క్షేత్రస్థాయిలో ఇప్పటికే రెండుపార్టీలు ఒక అవగాహనకు వవచ్చాయి. ఈ తరుణంలో గంటా ఇప్పుడు రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. తనకు కోరుకున్న భీమిలి సీటు కావాలని పట్టుబడుతున్నారు. మొత్తంగా రాజకీయంగా లబ్ది కలిగితే తప్ప కదలని స్థితిలో ఇప్పుడు గంటా శ్రీనివాసరావు ఉన్నాడన్న ప్రచారం సాగుతోంది.

## కోతుల బెడదతో ప్రజల ఆందోళన

### పళ్ల మొక్కల పెంపకం ద్వారా ఉపశమనం
### అటవీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెట్ల పెంపకం

వరంగల్,ఫిబ్రవరి26: కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అనుకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయితే అవేవీ సాధ్యం కాలేదు. ఇదంతా ప్రచారానికి పరిమితం అయ్యింది. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పన హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హరితహారం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కానీ కోతుల బెడద నివారణకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి

### టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ హర్షం

హనుమకొండ,ఫిబ్రవరి26: తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది.ఐజేయు జాతీయ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, కోశాధికారి బి. పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ,గుంటి విద్యాసాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్, పివి మదన్ మోహన్, జిల్లా కార్యవర్గం,ఆఫీస్ బేరర్ లు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీవో 317 పై రెండు నెలల్లో కిమిటీ నివేదిక సమర్పించాలి

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి
### ఎస్టీయూటీయస్ డిమాండ్

హనుమకొండ,ఫిబ్రవరి26: ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన 317 జీవో పై నియమించిన ముగ్గురు మంత్రులతో కూడిన సబ్ కమిటీ నివేదికను రెండు నెలల్లో ప్రభుత్వానికి నివేదించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం. పర్వత్ రెడ్డి, జి. సదానందం గౌడ్ లు అన్నారు. హనుమకొండ ఎస్టీయూ భవన్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం సబ్ కమిటీ నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. వెంటనే అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించాలని కోరారు. న్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పార్లమెంట్ ఎన్నికలకు ముందే అఖా విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, మధ్యంతరంగా నిలిచిపోయిన ఉపాధ్యాయ

బదిలీలు, పదోన్నతుల పక్రియ ను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లోక్ సభ ఎన్నికల కోడ్ రాక ముందే మూడు పెండింగ్ డిఏలు మజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లు, పాఠశాల పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఎస్టీయూ చేసిన ప్రాతినిథ్యం మేరకు ఎస్సీఆర్టీ లో అక్రమ డిప్యూటేషన్లు రద్దయ్యాయని, ముమ్ముందు పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ ఖాళీ పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ట్రెజరీలలో పెండింగు లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రీమియంతో కూడిన హెల్త్ కార్డులు జారీ చేసి, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.యిడెడ్ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేసి నియామకాలు చేపట్టాలని కోరారు.మావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య సంఘ మాస పత్రిక సంపాదకులు ప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి. రవి, జుట్టు గజేందర్,ఎం. రంగా రావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు ఏవి. సుధాకర్, మీర్ మహ్మద్ అలీ, రాష్ట్ర కార్యదర్శి ఆర్ సుధాకర్ రెడ్డి, ఏఐఎస్ టీఎఫ్ జాతీయ మహిళా ఉపాధ్యక్షులు వీరమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పాల్గొన్నారు.

# సినిమా తీరు

## త్రివిక్రమ్ - బన్నీ.. మళ్లీ లోకల్ ఫ్లేవరే కానీ..

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అల్లు అర్జున్ తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుపై ఇదివరకే ఒక క్లారిటీ ఇచ్చారు. ఇంతకుముందే వీరి కలయికలో వచ్చిన జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల..వైకుంఠపురములో సినిమాలు ఏ స్థాయిలో సక్సెస్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దాదాపు త్రివిక్రమ్ అన్ని కథలు లోకల్ తెలుగు ఆడియెన్స్ కు కనెక్ట్ అయ్యే విధంగానే ఉంటాయి. ఇక బన్నీ తో మరో సినిమాను అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురావాలి అని త్రివిక్రమ్ ప్రస్తుతం స్క్రిప్ట్ పనుల్లో చాలా బిజీగా ఉన్నాడు. ప్రభాస్ ఎక్కడికెళ్లినా వాళ్ళు ఉండాల్సిందే..



అయితే ఈసారి కేవలం తెలుగులోనే కాకుండా మిగతా భాషల్లో కూడా సినిమా హైలైట్ అయ్యే విధంగా ఉండాలి అని పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా ప్రాజెక్టు ఉండబోతుంది అని ముందుగానే ఒక హింట్ అయితే ఇచ్చేశారు. అయితే ఈ ఇద్దరు ఎలాంటి సినిమా చేస్తారు అనే విషయంలో కూడా చాలా రకాల గాసిప్స్ పుట్టుకొచ్చాయి. పిరియాడికల్ మూవీ అని హిస్టారికల్ నేపథ్యం ఉన్న కథ అంటూ మరికొన్ని రూమర్స్ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇక ఇలాంటి వార్తలు ఎన్ని వస్తున్నా కూడా అధికారికంగా ఇప్పటివరకు ఎవరు కూడా పెద్దగా క్లారిటీ అయితే ఇవ్వలేదు. ఇక లేటెస్ట్ గా ఇండస్ట్రీలో వినిపిస్తున్న మరొక టాక్ ప్రకారం ఈ సినిమాలో అల్లు అర్జున్ కంప్లీట్ గా తెలంగాణ మాండలికంలో డైలాగ్స్ చెప్పబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే పుష్పలో అతను చెప్పిన డైలాగ్స్ ఏ రేంజ్ లో వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మోహన్ బాబు సంచలన లేఖ! ఇక ఇప్పుడు పూర్తిస్థాయిలో తెలంగాణ డైలాగ్స్ చెప్పబోతున్నట్లుగా తెలుస్తోంది. అల్లు అర్జున్ ఇదివరకే రుద్రమదేవి సినిమాలో గోన గన్నారెడ్డి పాత్రలో తెలంగాణ భాషతో డైలాగ్ లు చెప్పి బాగా మెప్పించాడు. ఇక ఇప్పుడు త్రివిక్రమ్ సినిమా కోసం కూడా తెలంగాణ లోకల్ ఫ్లేవర్ కు తగ్గట్టుగా డైలాగ్స్ చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. అయితే సినిమా పాన్ ఇండియా రేంజ్ లో తెరపైకి తీసుకువస్తూనే లోకల్ ఫ్లేవర్ ను త్రివిక్రమ్ హైలైట్ చేయబోతున్నట్లుగా టాక్. కథ మాత్రం యూనివర్సల్ గా అందరికీ కనెక్ట్ అయ్యేలానే ఉంటుందట. అందుకని ఈ ప్రాజెక్టుపై అల్లు అర్జున్ కూడా ఎక్కువగా ఆసక్తిని చూపిస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయిలో స్క్రిప్టు సిద్ధమైన తర్వాతనే సినిమాపై అఫీషియల్ గా మరొక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప సినిమా గ్రాండ్ గా తెరపైకి రాబోతోంది. తప్పకుండా ఈ సినిమాతో వెయ్యి కోట్ల బాక్సాఫీస్ మార్కెట్ ను అందుకోవాలని అనుకుంటున్నాడు. ఇక తర్వాత వచ్చే సినిమా కూడా అలానే ఉండాలి అని అతను ఆలోచిస్తున్నాడు. మరి త్రివిక్రమ్ అల్లు అర్జున్ ను మెప్పించే విధంగా ఎలాంటి కథను సిద్ధం చేస్తాడో చూడాలి.

## ప్రభాస్ ఎక్కడికెళ్లినా వాళ్ళు ఉండాల్సిందే..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ చాలాకాలంగా బిగ్ బడ్జెట్ సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. ఇక అప్పుడప్పుడు కాస్త రెస్ట్ తీసుకోవడానికి విదేశాలకు వెళుతూ ఉంటాడు. ప్రభాస్ ఒకప్పుడు ఈ రేంజ్ లో స్టార్ హోదా రాకముందు మాత్రం తన ఫామ్ హౌస్ లో ఎక్కువగా ఉండడానికి ఇష్టపడేవాడు. అయితే ప్రభాస్ కు ఒకే చోట ఉండాలన్నా కూడా అంతగా ఇష్టం ఉండదు.బయట కూడా తిరగాలని చాలా ఇంట్రెస్ట్ చూపిస్తూ ఉంటాడు. ఒకప్పుడు హైదరాబాద్లో బెస్ట్ ఫుడ్ ఏది ఉంటే అది ప్రభాస్ వెంటనే తినాలని అనుకునేవారు. చాలా ఇంటర్వ్యూలలో ఈ విషయాన్ని తెలియజేశాడు. ఆఖరికి లోకల్ పానీపూరి కూడా వదల్లేదు అని ఎన్నోసార్లు చెప్పాడు. అయితే ఇప్పటికి కూడా ప్రభాస్ అంతే సింపుల్ గా ఉండడానికి ఇష్టపడతాడు. కానీ బయట మాత్రం తిరిగే స్వేచ్ఛ ఉండదు కాబట్టి ఎక్కువగా విదేశాలకు వెళుతూ ఉన్నాడు. అయితే అక్కడ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభాస్ ప్రత్యేకంగా ఒక ఇంటిని లేదా విల్లా లాంటివి రెంటుకు తీసుకుని ఉంటున్నట్లుగా తెలుస్తోంది. అందుకోసం ఖర్చు కూడా గట్టిగానే పెడుతున్నాడు. ఆ మధ్య ఇటలీలో కూడా ప్రభాస్ ఒక పెద్ద బంగ్లా తీసుకున్నాడు అని చాలా రకాల వార్తలు వచ్చాయి. సాహో సినిమా తర్వాత కొన్నాళ్ళు ప్రభాస్ అక్కడే రెస్ట్ తీసుకున్నాడు. అప్పుడప్పుడు యూఎస్ కూడా వెళ్లడం కామన్. ఇక రీసెంట్ గా అతను లండన్ వెళ్లగా అక్కడ కూడా మరొక విల్లా ను రెంట్ తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఆ విల్లా రెంట్ దాదాపు 60 లక్షలు అని తెలుస్తోంది. ఇక ప్రభాస్ తో పాటు అతని టీం కూడా ఎల్లప్పుడూ విదేశాలకు వెళ్లడం కామన్ గా మారిపోయింది. ముఖ్యంగా ప్రభాస్ కోసం ప్రత్యేకంగా ఒక చెఫ్ కూడా ఎల్లప్పుడూ అతని వెంటే ప్రయాణాలు చేస్తూ ఉంటాడు. అతని



మేనేజర్స్ కూడా ప్రభాస్ తో పాటు విదేశాలకు వెళ్లాల్సిందే. ఇక ప్రభాస్ మంచి భోజనం ప్రియుడు కాబట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న చెఫ్ ఏ దేశం వెళ్లినా వెంట ఉండాల్సిందే. అతనికి ఇష్టమైన రకరకాల వంటలను తనే చేయడం, లేదంటే అక్కడ ఉన్న బెస్ట్ చెఫ్ లను పిలిపించి వండించడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇక వారి కోసం కూడా ఖర్చు గట్టిగానే చేస్తున్న ప్రభాస్ మొత్తంగా విదేశాలకు హాలిడేస్ కోసం వెళితే మాత్రం కోట్లల్లో ఖర్చు చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏదేమైనా ప్రభాస్ వెళితే అసిస్టెంట్లకు కూడా ఒక హాలిడే వెకేషన్ లాంటిదే అని చెప్పవచ్చు. ఇక ప్రభాస్ దగ్గర పని చేసేవారిలో ఎక్కువగా అతని స్నేహితులు ఉంటారని అందరికి తెలిసిందే. ఒకవేళ వేరే వారు పనిలో చేరినా ప్రభాస్ మంచితనంకు ఫ్రెండ్స్ అయిపోతారు.

## వంట గది నిర్మాణం విషయంలో పాటించవలసిన వాస్తు నియమాలు




ఏ సంస్కృతిలో పుట్టి పెరిగినా, మనం తీసుకునే ఆహారం, మన ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. మనం తీసుకునే ఆహారం పోషక పరంగా మన శరీరం మరియు మనస్సును ప్రభావితం చేస్తుందనడాన్ని ఎవరూ కాదనలేరు. వాస్తవానికి, మనం ఆహారం సిద్ధం చేసేటప్పుడు పాటించే పరిశుభ్రత కూడా మన ఆరోగ్య విషయంలో ప్రధాన్యత సంతరించుకుంది.అందువల్ల, దేశంలో ఏ మూలకి వెళ్లినా, వంటగది యొక్క పరిశుభ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. గతంలో, సాంప్రదాయిక గృహాలలో, వంటగది ఇంటి నుండి పూర్తిగా వేరుగా ఉండేది.వంట గది నిర్మాణం విషయంలో పాటించవలసిన వాస్తు నియమాలువంట గది నిర్మాణం విషయంలో పాటించవలసిన వాస్తు చిట్కాలుఈ రోజుల్లో చాలా గృహాలలో (ఫ్లాట్లతో సహా), వంటగదిని ఆనుకుని డైనింగ్ హాల్ కలిగివున్నప్పటికీ, గృహంలో వంటగది యొక్క స్థానం ఆ గృహంలోని సంపద మరియు ఆరోగ్యాన్ని నిర్దేశిస్తుంది.పైన చెప్పినవన్నీ వాస్తవానికి, భారతీయ సంప్రదాయ వాస్తు శాస్త్రంలో చెప్పబడిన విషయాలే! నేడు, ఆధునిక మనస్తత్వవేత్తలు కూడా వంటగది యొక్క స్థానం, మన మానసిక శ్రేయస్సు విషయంలో ముఖ్యపాత్రను పోషిస్తుందని ధ్రువీకరించారు. ఈ వ్యాసం ద్వారా, మనము ఇంట్లో వంటగది యొక్క స్థానం గురించి తెలుసుకుందాం. వాస్తు శాస్త్రంలో పేర్కొన్న విధంగా, మీరు ఖచ్చితంగా అమలు చేయడం సాధ్యం కాకపోతే, అనుసరించదగిన మార్గాలను ఇప్పుడు చర్చిద్దాము.వంటగది యొక్క దిశశాస్త్ర ప్రకారం, మీ ఇల్లు ఏ దిశలో ఉన్నా , వంటగది మాత్రం ఎల్లప్పుడూ ఆగ్నేయ దిశలోనే ఉండాలి. వంటగది లోపల, మీరు ఆహారాన్ని వండే గట్టు తూర్పు వైపుగా ఉండాలి. ఆధునిక హంగులను సమకూర్చుకున్న వంటగదిలో, మైక్రోవేవ్ ఓవెన్, ఇండక్షన్ ఓవెన్, గ్యాస్ బర్నర్, మొదలైనటు వంటి పలు సదుపాయాలు ఉంటాయి.వంటగది గట్టుపై మీరు ఏ పద్దతిని ఉపయోగించి వంట చేస్తారో దానికి అనుకూలమైన పరికరాలను అమార్చాలి. ఆహారాన్ని తయారుచేసే సమయంలో, తయారు చేసే వారు, తూర్పు ముఖంగా ఉంటే, వారి తనుమనస్సులను వంటలో సంపూర్ణంగా నిమగ్నం చేయగలుగుతారు. దీని వల్ల ఆహారంలో రుచి, శుచి మరియు ఆరోగ్యం నిండుతాయని వాస్తు శాస్త్రం పేర్కొంది.వానవులపై దీని ప్రభావం:ఇక్కడ గమనించదగ్గ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, వంటగది సరైన స్థానంలో ఉంటే వంట చేసే వ్యక్తికి సదుపాయంగా ఉండటమే కాక, ఆహారాన్ని తినే వారికి కూడా మేలుచేస్తుందనే వాస్తవాన్ని వాస్తు శాస్త్రం కనుగొంది.అటువంటి స్వల్ప మార్పులు చేసుకోవడం వలన కలిగే ఫలితం మూలంగా, మొత్తం కుటుంబ సభ్యులలో అనుకూల భావాలు నిండి ఉంటారు. అంతేకాక, కుటుంబ సభ్యులు వివిధ రకాల దుష్ప్రభావాల నుండి దూరంగా ఉంటారు. ఇటువంటి పరిస్థితులు నెలకొన్న కుటుంబంలోని సభ్యుల మధ్య ప్రేమ మరియు మెరుగైన పరస్పర అవగాహన ఉంటుంది.త్యామ్నాయ పరిష్కారాలు:కొన్ని సందర్భాల్లో పైన పేర్కొన్న విధంగా సరైన దిశలో వంటగదిని నిర్మించటం సాధ్యం కాకపోవచ్చు. అటువంటి సందర్భంలో, వంటగది ఇంటి మధ్యభాగంలో లేదా ఉత్తర దిశ ముఖంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకుండా చూసుకోవాలి.అటువంటి దిశలో కట్టబడిన వంటగది, మీ కుటుంబం యొక్క శ్రేయస్సుకి హానికరంగా పరిణమిస్తుంది.

## కవ్వించే చూపుల అందాల రాశి

ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఈ అమ్మడు చిన్న హీరోలకు జోడీగా నటించి మెప్పించింది. అయితే స్టార్ హీరోలకు మాత్రం వాంటెడ్ అవ్వలేక పోయింది. అందాల రాశి పేరుకు తగ్గట్లుగానే అందంగా కనిపించడం కోసం ఆ మధ్య చాలా బరువు తగ్గింది.తెలుగు తో పాటు తమిళం మరియు ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడు నటిస్తూ మెప్పించింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి ఈ ఫోటోలతో నిరూపితం అయ్యింది.అందాల ముద్దుగుమ్మ రాశి ఖన్నా టైట్ ఫిట్ డ్రెస్ లో అలా బెడ్ పై పడుకుని ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. ఒక వైపు స్లీవ్ లెస్ డ్రెస్ తో కవ్విస్తోంది. ఈ రేంజ్ అందాల ఆరబోత చేస్తున్న కారణంగానే ముద్దుగుమ్మ రాశి ఖన్నా కి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఈ మధ్య కాలంలో తెలుగు లో పెద్దగా సినిమాలు చేయలేక పోతున్న ఈ అమ్మడు కోలీవుడ్ లో మాత్రం ఆఫర్లు దక్కించుకుంటూ కెరీర్ లో సాగుతోంది. మళ్లీ తెలుగు లో బిజీ అవుతుందేమో చూడాలి. తెలుగు లో ఈ అమ్మడికి ఒక్క మంచి హిట్ పడితే కచ్చితంగా బిజీ అయ్యే అవకాశాలు లేకపోలేదు.



## అందానికే మరో అందం....






## లేడీ విరాట్ కోహ్లీనా.. మజాకానా.! మాట్లాడుతుంటే ఫ్యాన్స్ ఏం చేశారో తెల్సా.? రఫ్ఫాడించాల్సిందే..

లీగుల యందు ఐపీఎల్ టోర్నీ వేరయా.. క్రేజ్ యందు ఆర్సీబీ జట్టు క్రేజే వేరయా.. ఫ్యాన్స్ పిచ్చి పీక్స్‌రో.. ఆటగాళ్ళు మైదానంలో రాక్స్‌రో.. అత్యధిక ధనిక క్రికెట్ లీగ్ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఉన్న ఫ్యాన్స్ ఫాలోయింగ్ పూర్తిగా వేరని చెప్పాలి.ఆ జట్టు ఒక్కసారి కూడా కప్ గెలవకపోయినా.. డైహార్డ్ ఫ్యాన్స్ ఎందరో ఉన్నారు. అలాగే ఆర్సీబీ ఉమెన్స్ టీం కూడా ట్రోఫీ గెలవకపోయినా.. సపోర్ట్ చేసేవాళ్లు ఏమాత్రం తగ్గలేదు.




ఇందుకు కారణం విరాట్ కోహ్లీ, స్మృతి మంధాన. ఇటీవల మొదలైన డబ్ల్యూపీఎల్‌లో బెంగళూరు ఉమెన్స్ జట్టు బోణీ కొట్టింది. తొలి మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌పై లాస్ట్ బంతికి థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ఇక ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధానకు ఉన్న క్రేజ్ చూసి అంతా షాకయ్యారు.మ్యాచ్‌కు ముందు టాస్ వేసే సమయంలో బెంగళూరు కెప్టెన్ స్మృతి మంధాన.. కామెంటేటర్‌తో కాసేపు ముచ్చటించింది. ఆ తరుణంలో ఆమెను మాట్లాడనివ్వకుండా కాసేపు ఈలలతో.. స్మృతి.. స్మృతి అంటూ గట్టిగా అరిచారు అభిమానులు. ఆర్సీబీ, ఆర్సీబీ అంటూ కేకలు వేస్తూ.. హల్చల్ చేశారు. ఇక ఆ అరుపులకు స్మృతి నోట మాట రాలేదు. దీంతో ఆమె నవ్వుతూ అభిమానుల వైపు చూసి ఎలాగోలా మాట్లాడింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్ల నుంచి వరుసపెట్టి కామెంట్స్ హోరెత్తుతున్నాయి. బెంగళూరులో విరాట్ కోహ్లీకి ఉన్న క్రేజ్ ఎంతో.. స్మృతికి కూడా అంటే క్రేజ్ ఉందని నెటిజన్లు అంటున్నారు. అందుకు ప్రూఫ్ ఇదేనని పేర్కొంటున్నారు. మరొకరు అయితే.. ఆర్సీబీ ఫ్యాన్స్ లాయల్టీ ఇది అని.. ఎంత కష్టం వచ్చినా.. జట్టును విడిచిపెట్టరని చెబుతున్నారు. లేట్ ఎందుకు మీరూ వీడియోపై ఓ లుక్కేయండి.

## 'యూనివర్సల్ బాస్' వచ్చేశాడు.. తెలంగాణ టైగర్స్ సారథిగా బరిలోకి.. తొలి మ్యాచ్ ఎప్పుడంటే?



ఇండియన్ వెటరన్ ప్రీమియర్ లీగ్) మొదటి సీజన్ కోసం వెస్టిండీస్ లెజెండరీ బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్ (అవ)ఆదివారం గ్రేటర్ నోయిడా చేరుకున్నాడు.అతను సోమవారం షాహీద్ విజయ్ సింగ్ పాథిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే బిగ్ మ్యాచ్‌లో జట్టుతో చేరనున్నాడు. క్రిస్ గేల్ తెలంగాణ టైగర్స్ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఆయన నోయిడా రాక అభిమానుల్లో ఉత్కంఠను పెంచింది. గ్రేటర్ నోయిడాలో తమ అభిమాన ఆటగాడి పవర్ హిట్టింగ్ చూసేందుకు అభిమానులంతా సిద్ధంగా ఉన్నారు.ఃఎఅఎ యాక్టింగ్ ప్రెసిడెంట్, ఎఎఖఐ చైర్మన్ ప్రవీణ్ త్యాగి మాట్లాడుతూ, 'గ్రేటర్ నోయిడాకు క్రిస్ గేల్‌ను స్వాగతిస్తున్నందుకు మేం చాలా సంతోషంగా ఉన్నాం. అతని ఉనికి ఇండియన్ వెటరన్ ప్రీమియర్ లీగ్‌కి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. అతనిని చూడటానికి మేం ఎదురుచూస్తున్నాం. పవర్ హిట్టింగ్ కోసం ఆత్రుతగా వేచి ఉన్నాం' అంటూ చెప్పుకొచ్చాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.